ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాఖ్యలు చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఏసీపీ జగన్‌కు ఫిర్యాదు చేస్తున్న కందుల మధు, విజయ్ రావులు

అనుచిత వ్యాఖ్యలపై
పోలీసులకు ఫిర్యాదు

సికింద్రాబాద్, డిసెంబర్ 24: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై ఓ ట్యూబ్ చానల్‌లో వైల్డ్ ఉల్ఫ్ డిజిటల్ మీడియా యాంకర్ సీఎస్ రావు, సుంకరి వెంకటేశ్వర్లు నిరాధారమైన ఆరోపణలు, వేలకోట్లు ఆస్తులు సంపాదించారని తప్పుడు ఆరోపణలు చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డా. కందుల మధు, విజయ్ రావులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు..ఏసీపీ జగన్‌ను కలిసి.. వారిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత పరువుకు నష్టం కలిగించడం, మహిళా నేత అనే గౌరవం లేకుండా మాట్లాడటంతో వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికిరణ్, రంగా, పవన్, తదితరులు పాల్గొన్నారు.

అదుపులోకి తీసుకున్న దొంగలు, స్వాధీనం చేసుకున్న ఆటోలతో మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ రవికుమార్, క్రైం సిబ్బంది

పార్కింగ్‌చేసిన ఆటోలు అపహరణ
దొంగల ముఠా అరెస్ట్.. 6 ఆటోలు స్వాధీనం

వెంగళరావునగర్, డిసెంబర్ 24 : రాత్రి వేళల్లో పార్కింగ్ చేసిన ఆటోలను చోరీ చేస్తున్న దొంగల ముఠాను మధురానగర్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.8 లక్షల విలువ చేసే 6 ఆటోలను స్వాధీనం చేస్తున్నారు. మంగళవారం మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీఐ రవికుమార్‌తో కలిసి పంజాగుట్ట డివిజన్ ఏసీపీ మోహన్ కుమార్ వివరాలు వెల్లడించారు. శంషాబాద్‌కు చెందిన కల్యాం వెంకటేశ్ ఆటో డ్రైవర్. అయితే వచ్చే డబ్బు సరిపోకపోవడంతో ఆటోలను చోరీచేసి విక్రయించాలకున్నాడు. అందుకు శంషాబాద్‌లో ఉండే స్నేహితులు పాముల రాజు, తూర్పాటి శ్రీశైలంలను కలుపుకున్నాడు. ఇలా ముగ్గురు ముఠాగా ఏర్పడి.. రాత్రి వేళల్లో నగరంలో పార్కింగ్ చేసే ఆటోలను గుర్తించి అపహరించుకెళ్లి విక్రయించేవారు. ఒక్కో ఆటోను రూ.20 నుంచి రూ.25వేలకు విక్రయించి వచ్చిన డబ్బును పంచుకునేవారు. అయితే చోరీ చేసిన ఆటోలో ఈ ముగ్గురు వెళ్తూ యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆటోల చోరీ విషయం బయటపడింది. కాగా.. వారిపద్ద ఆటోను కొనుగోలు చేసిన ఇబ్రహీంపట్నంకు చెందిన ఏడుల కుమార్‌ను సైతం అదుపులోకి తీసుకున్నారు. సైదాబాద్ ప్రాంతానికి చెందిన జవహర్‌కు మరో ఆటోను విక్రయించినట్లు తేలింది. వారి నుంచి ఆరు ఆటోలను స్వాధీనం చేసుకుని.. నిందితులు వెంకటేశ్, రాజు, శ్రీశైలం, కుమార్‌లను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మధ్యంతర బెయిల్‌పై ఉండి.. మంగళ వారం విచారణ నిమిత్తం చిక్కడపల్లి పోలీస్టేషన్‌కు వస్తున్న సినీ నటుడు అల్లు అర్జున్

అల్లు అర్జున్ వెనక ఏదో శక్తి ఉంది
అసెంబ్లీలో సీఎం ప్రసంగం.. వెంటనే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌తో రచ్చ
సినీ రంగంలోని వలసవాదులతీరును ఖండించాలి..
సీనియర్ న్యాయవాది శ్రీనివాస్ రెడ్డి

సిటీబ్యూరో, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారం వెనక ఏదో శక్తి దాగి ఉందని, వారే కొత్త సంక్షోభానికి కుట్ర పన్నుతున్నారని సీనియర్ న్యాయవాది పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అల్లు అర్జున్ వ్యవహారంతో ఈ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో అది జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. అల్లు అర్జున్ అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించిన తర్వాత అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టడం రచ్చకు దారి తీసిందన్నారు. అల్లు అర్జున్ కుటుంబాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఉన్నాయని, పక్క రాష్ట్రాలు సైతం మద్దతునిస్తున్నాయన్నారు. కానీ బాధిత కుటుంబానికి అండగా నిలబడాల్సింది తెలంగాణ సమాజమే నన్నారు. సినిమా ఇండస్ట్రీ పక్షాన నిలబడినవారు తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతారన్నారు. సినిమా రంగంలోని వలసవాదులతీరును ఖండించాలన్నారు.

నిర్మాణంలో ఉన్న ఆర్చీపై విద్యుత్‌షాక్‌కు గురై
గుర్తు తెలియని యువకుడు మృతి

దుండిగల్, డిసెంబర్ 24 : నిర్మాణంలో ఉన్న కాలనీ ఆర్చీపై గుర్తుతెలియని యువకుడు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . పోలీసుల వివరాల ప్రకారం... దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని కేవీఆర్ కాలనీ ప్రధానగేట్ వద్ద అధికార పార్టీకి చెందిన ఓ బడానాయకుడు ఆర్చీ(కమాన్)ని నిర్మిస్తున్నాడు. కాగా.. సోమవారం మధ్యాహ్నం గుర్తు తెలియని యువకుడు(30–35) ఇనుప రాడ్డుతో ఆర్చీ పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు ఇనుపరాడ్డు పైన ఉన్న కరెంట్‌తీగలకు తగలడంతో ఒక్కసారిగా కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే సదరు యువకుడి వివరాలు మంగళవారం సాయంత్రం వరకూ తెలియరాలేదని, ఎవరు ఫిర్యాదు చేయలేదని పోలీసులు పేర్కొన్నారు. దీంతో సుమోటోగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించినట్లు తెలిపారు. అయితే యువకుడు మరణించి 24 గంటలు పూరైనా పూర్తి వివరాలు తెలియలేదనడం పట్ల స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతి చెందిన యువకుడు అక్కడ పనిచేసే కార్మికుడు అయితే తోటి కార్మికులు ఎందుకు ఫిర్యాదు చేయలేదు...?ఒక వేళ అతను కార్మికుడు కాకపోతే.. అక్కడ పని చేస్తున్న వారు మృతుడు కమాన్ ఎక్కేంత వరకు ఏం చేస్తున్నారు...? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. కేవలం అధికార పార్టీకి చెందిన ఓ బడానాయకుడి నిర్మాణం కావడంతోనే పోలీసులు మిన్నకుండి పోయారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

సదస్సులో ప్రతిజ్ఞ చేస్తున్న తెలంగాణ యాంటీ నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య, అధికారులు

డ్రగ్స్‌కు దూరంగా ఉండండి
తెలంగాణ యాంటీ నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య

హయత్‌నగర్, డిసెంబర్ 24 : యువకులు డ్రగ్స్ బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ చీఫ్ సందీప్ శాండిల్య సూచించారు. మంగళవారం హయత్‌నగర్‌లోని వర్డ్‌అండ్‌డీడ్ స్కూల్‌లో దాదాపు 500 మంది ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా డ్రగ్స్‌కు బానిసైన సెలబ్రిటీలు, డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకుని చనిపోయినవారిపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది న్యూఇయర్ వేడుకలను యువత డ్రగ్స్ రహితంగా నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణలో డ్రగ్స్‌కు అలవాటు లేకుండా ఉంటే యువకులు చాలా చురుకుగా ఉంటారని, డ్రగ్స్‌కు అలవాటుపడితే వారి బుద్ధి మందగిస్తుందని తెలిపారు. నూత సంవత్సర వేడుకల సందర్భంగా పబ్స్, హోటల్స్, రిసార్ట్స్ నిర్వాహకులు డ్రగ్స్ లేకుండా వేడుకలు నిర్వహించుకోవాలని, డాగ్స్ స్లీపర్స్‌తో ప్రత్యేక టీమ్‌లతో నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాంటీ అవేర్‌నెస్ టీమ్ డీఎస్పీ పి.సుబ్బిరామిరెడ్డి, యాంటీ డ్రగ్స్ రాచకొండ డీఎస్పీ పి.రమేశ్, హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, యాంటీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు రామ్‌ప్రసాద్, శ్రీనివాసులు, తెలంగాణ–3 ఎన్‌సీసీ బెటాలియన్ హైదరాబాద్ గ్రూప్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్లాట్లు విక్రయం
ముగ్గురు అరెస్ట్

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

హయత్‌నగర్, డిసెంబర్ 24 : ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి ఖాళీగా ఉన్న ప్లాట్లను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్మన్‌ఘాట్, గ్రీన్‌పార్క్ కాలనీకి చెందిన ముడావత్ దీప్లా నాయక్, నందనవనంకు చెందిన కేతావత్ పూల్‌సింగ్, అబ్దుల్లాపూర్‌మెట్‌కు చెందిన మాచగోని రంగయ్య, బిరాదర్ మారుతీ, స్వామి నాయక్, రమేశ్ నాయక్, మరికొంత మంది కలిసి కొంతకాలంగా ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి వాటి సీసీ కాపీల ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేసి అమాయకులకు విక్రయించి మోసాలకు పాల్పడుతున్నారు. వాటిల్లో భాగంగా పెద్ద అంబర్‌పేట సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గండిచెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.183, 186, 187, 188, 189లలో చాలా కాలంగా రిజిస్ట్రేషన్ జరగని ప్లాట్లను గుర్తించి వాటికి ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారుచేసి ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు. దీన్ని గమనించిన సదరు ప్లాటు యజమాని వాణి, భర్త శ్యామ్ ప్రసాద్‌ల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహించారు. ప్రధాన నిందితులైన ముడావత్ దీప్లానాయక్, కేతావత్ పూల్‌సింగ్, రంగయ్యలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరికొంతమంది పరారీలో ఉన్నారు.

అత్తాపూర్ గ్రామంలో జలమండలికి చెందిన భూమిని పరిశీలిస్తున్న అధికారులు

జలమండలి భూమి కబ్జా కాలేదు
జలమండలి అధికారులు

సిటీబ్యూరో, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం, అత్తాపూర్ గ్రామంలో జలమండలికి చెందిన భూమి కబ్జా కాలేదని జలమండలి అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. 2006లో వివిధ సర్వే నంబర్లలో 24.20 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు కేటాయించిందన్నారు. ఈ భూమిలో 23, 51 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన రెండు ఎస్టీపీలను నిర్మించిందన్నారు. ఇటీవల కాలంలో మరో రెండు ఎస్టీపీల నిర్మాణం 64, 40 ఎంఎల్‌డీల సామర్థ్యంతో పనులు చేపడుతున్నామన్నారు. ఈ ఎస్టీపీల నిర్మాణ సమయంలో కొంత మంది స్థానికులు జలమండలి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించారని అధికారులు పేర్కొన్నారు. కానీ అధికారులు అప్రమత్తమై పోలీసులు, హైడ్రా, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి సర్వే నిర్వహించి సరిహద్దుల్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ భూమి మొత్తానికి కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారని, జలమండలికి సంబంధించిన భూమి కబ్జా కాలేదని అధికారులు తెలిపారు.

బస్సులో ప్రయాణికుడి గొలుసు తస్కరణ

బంజారాహిల్స్, డిసెంబర్ 24: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న యువకుడి దృష్టి మరల్చి బంగారు గొలుసును కాజేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడం జిల్లాకు చెందిన శ్రీకంత.. కేపీహెచ్‌బీలోని బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. మంగళవారం మెహదీపట్నంకు వెళ్లి తిరిగి ఆర్టీసీ బస్సులో కేపీహెచ్‌బీకి బయలుదేరాడు. బస్సు మాసాబ్ ట్యాంక్ దాటగానే పక్కసీట్లో కూర్చున్న వ్యక్తి తనకు వాంతి వస్తున్నట్లు నటించాడు. దీంతో గుట్కా మీదపడుతుందనే ఉద్దేశంలో సీట్లోంచి లేచి ముందుకు వెళ్లి నిలబడ్డాడు. అతడిని ముగ్గురు, నలుగురు చుట్టుముట్టి ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. కాసేపటికి బస్సు జీవీకే వద్దకు రాగానే తనమెడలోని గొలుసు మాయమయినట్లు గుర్తించిన శ్రీకంత.. ఈ విషయాన్ని కండెక్టర్‌కు చెప్పాడు. అంతకుముందు స్టాప్‌లో కొంతమంది వ్యక్తులు హడావుడిగా దిగారని, వారే తన దృష్టి మరల్చి 11గ్రాముల బంగారు గొలుసు కాజేశారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

ఆస్తుల రికవరీ శాఖ
249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500 038.

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2)/8(6)}

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరిచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించటలో మీరు విఫలమైనందున అధికృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయింపబడ తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, అమ్మకం ప్రకటన ప్రమరణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన క్లాసిఫికేషన్: ఇంటర్నల్ ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

1 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) M/s గుర్రు సాయి హాస్టల్, ప్రాతినిధ్యం వహించు దాని యజమాని: శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్,** ఇం.నెం. 7-1-170, మారుతి వీధి, బండిమెట్, మోండా మార్కెట్, సికింద్రాబాద్–500 003. **యజమాని మరియు తనభాదారు: 2) శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్,** ఇం.నెం. 7-1-170, మారుతి వీధి, బండిమెట్, మోండా మార్కెట్, సికింద్రాబాద్–500 003. **హామీదారు మరియు తనభాదారు: 3) శ్రీమతి ఎం.రూపిక,** 7-1-170, మారుతి వీధి, బండిమెట్, మోండా మార్కెట్, సికింద్రాబాద్–500 003.
డిమాండ్ నోటీస్ తేది: 02-01-2019 **స్వాధీనతా ప్రకటన తేది: 20-05-2019**
మొత్తం బకాయి: 31–10–2024 నాటికి **రూ. 3,09,66,315.13 (మూడు కోట్ల తొమ్మిది లక్షల అరవై ఆరు వేల మూడు వందల పదిహేను రూపాయల పదమూడు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
ఆస్తుల షెడ్యూలు
ఆస్తి నెం. 1: శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్కు చెందిన సికింద్రాబాద్ మారుతి వీధి, బండిమెట్ స్ట్రీట్ వద్దగల 1382.92 చ.అడుగుల యొక్క నిర్మిత ప్రాంతంతో కలిసి విస్తీర్ణం 153.65 చ.గజాల ఇం.నెం. 7–1–20 మండి 21 (పాత నెం. 4040) గల భూమి మరియు భవనం యావత్తు మరియు **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలం మరియు డ్రైనేజీ, దక్షిణం: ఖాళీ స్థలం మరియు ఇం.నెం. 4041 & 4046, తూర్పు: ఇం.నెం. 4047, పడమర: ఇం.నెం. 7–1–22 & 7–1–23.
ఆస్తి నెం. 2: శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్ & శ్రీమతి ఎం.రూపికకు చెందిన సికింద్రాబాద్ మారుతి వీధి, బండిమెట్ స్ట్రీట్ వద్దగల 1382.92 చ.అడుగుల యొక్క నిర్మిత ప్రాంతంతో కలిసి విస్తీర్ణం 153.65 చ.గజాల ఇం.నెం. 7–1–22 మండి 23 (పాత నెం. 4040) గల భూమి మరియు భవనం యావత్తు మరియు **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలం మరియు డ్రైనేజీ, దక్షిణం: ఖాళీ స్థలం మరియు ఇం.నెం. 4041 & 4046, తూర్పు: ఇం.నెం. 7–1–20 & 7–1–21, పడమర: ఖాళీ స్థలం.
(గమనిక: శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్ & శ్రీమతి ఎం.రూపిక 307.30 చ.గజాల ల్యాండ్ ఏరియా కొనుగోలు చేశారు మరియు రెండు డాక్యుమెంట్లు నమోదు చేయబడినవి. ప్రతి డాక్యుమెంట్ 153.65 చ.గజాలు. రెండు డాక్యుమెంట్ల కొరకు రెండు ప్రత్యేక GHMC అనుమతులు పొందారు. కానీ, అవి రెండు డాక్యుమెంట్లతో ఒకే భవనంగా నిర్మించబడ్డాయి).
తేది: 21-12-2024

2 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ మాధంచెట్టి అనిల్ కుమార్,** ఇం.నెం. 7-1-170, మారుతి వీధి, బండిమెట్, మోండా మార్కెట్, సికింద్రాబాద్–500 003. **కో–ఆబ్లిగెంట్: 2) శ్రీమతి ఎం.రూపిక,** 7-1-170, మారుతి వీధి, బండిమెట్, మోండా మార్కెట్, సికింద్రాబాద్–500 003.
డిమాండ్ నోటీస్ తేది: 03-04-2019 **స్వాధీనతా ప్రకటన తేది: 26-04-2023**
మొత్తం బకాయి: 31–10–2024 నాటికి **రూ. 56,73,342.25 (యాభై ఆరు లక్షల డెబ్భై మూడు వేల మూడు వందల నలభై రెండు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
ఆస్తుల షెడ్యూలు
ఆస్తి నెం. 1: శ్రీ ఎం. అనిల్ కుమార్కు చెందిన 1388 చ.అడుగుల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు యొక్క బిల్ట్ ఏరియాతో విస్తీర్ణం 77.10 చ.గజాల సికింద్రాబాద్ మారుతి వీధిలోగల ఇం.నెం. 7–1–169 మరియు 170 (పాత నెం. 4805) గల ఇంటి ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఇం.నెం. 7–1–167 & 168, దక్షిణం: ఇం.నెం. 7–1–171, తూర్పు: లేన్, పడమర: ఇం.నెం. 7–1–164.
ఆస్తి నెం. 2: శ్రీ ఎం. అనిల్ కుమార్కు చెందిన 345 చ.అడుగుల బిల్ట్ ఏరియాతో విస్తీర్ణం 64.80 చ.గజాల సికింద్రాబాద్ మారుతి వీధిలోగల ఇం.నెం. 7–1–167 మరియు 168 (పాత నెం. 4804) గల ఇంటి ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఇం.ఎం. 7–1–166, దక్షిణం: ఇం.నెం. 7–1–169 & 170, తూర్పు: లేన్, పడమర: పొరుగువారి ఇల్లు.
తేది: 21-12-2024

3 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ పెమ్మడ శ్రీనివాసరావు, తండ్రి: పి.వీరభద్రరావు,** ప్లాట్ నెం. 66, ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, సాయిరాం టవర్స్, మిథిలా నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్–500 072, **వద్ద కూడా: శ్రీ పెమ్మడ శ్రీనివాసరావు, తండ్రి: పి.వీరభద్రరావు,** ఫ్లాట్ నెం. 601, బ్లాక్–డి, అపర్ణ సరోవర్ గ్రాండె, నల్లగండ్ల, లింగంపల్లి–500 019.
డిమాండ్ నోటీస్ తేది: 06-09-2024 **స్వాధీనతా ప్రకటన తేది: 09-12-2024**
మొత్తం బకాయి: 30–09–2024 నాటికి **రూ. 34,98,195.00 (ముప్పై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
ఆస్తుల షెడ్యూలు
రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, గాజులరామారం గ్రామం వద్దగల 'సాయిరాం టవర్స్' యొక్క సర్వే నెం. 307/2/6/7, 14, 16 & 26లో ప్లాట్ నెం. 66 భాగంపై నిర్మించబడిన విస్తీర్ణం 42.00 చ.గజాల (893.33 చ.గజాలలో) అవిభాజ్య వాటా భూమితోపాటు 80 చ.అడుగుల కారు పార్కింగ్ ఏరియా మరియు 1085 చ.అడుగుల (కామన్ ఏరియా కలుపుకుని) బిల్ట్‌ప్ ఏరియాతో ఫ్లాట్ నెం. 502 (5వ అంతస్తులో) ఆస్తి యావత్తు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: 40'–0'' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 67, తూర్పు: ప్లాట్ నెం. 66 భాగం, పడమర: పొరుగువారి భూమి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం. 503, దక్షిణం: లిఫ్ట్ & ఖాళీ స్థలం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ స్థలం.
తేది: 17-12-2024

4 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) M/s పద్మావతి ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహించు దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి.లక్ష్మీనారాయణ,** 4–88/1, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301 మరియు **M/s పద్మావతి ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహించు దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ జి.లక్ష్మీనారాయణ,** 4–88/2, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301. **మేనేజింగ్ పార్టనర్: 2) శ్రీ గాంధారి లక్ష్మీనారాయణ,** 4–88/1, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301 **మరియు శ్రీ గాంధారి లక్ష్మీనారాయణ,** 4–88/2, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301. **హామీదారు/తనభాదారు: 3) శ్రీమతి గాంధారి పద్మ,** ఇం.నెం. 4–88/1, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301 **మరియు శ్రీమతి గాంధారి పద్మ,** ఇం.నెం. 4–88/2, అన్నోజిగూడ, పోచారం, ఘట్‌కేసర్ మండలం–501 301.
డిమాండ్ నోటీస్ తేది: 28-01-2022 **స్వాధీనతా ప్రకటన తేది: 04-02-2023**
మొత్తం బకాయి: 31–10–2024 నాటికి **రూ. 61,71,668.38 (అరవై ఒక్క లక్షల డెబ్భై ఒక్క వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.
ఆస్తుల షెడ్యూలు
ఆస్తి: శ్రీమతి గాంధారి పద్మకు చెంది రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, పోచారం గ్రామ పంచాయతీ అన్నోజిగూడ గ్రామం యొక్క సర్వే నెం. 28లో విస్తీర్ణం 167 చ.గజాలలో ప్లాట్ నెం. 96, ఇం.నెం. 4–8 పై నివాస భూమి & భవనం. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 95, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం. 97, పడమర: ఇం.నెం. 4–88.
తేది: 21-12-2024

ప్రదేశం: హైదరాబాద్. **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326616

CHITS & DEPOSITS

★**Regd. Chits: 5L, 10L, 15L,** 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899.
NT-326882

OLD AGE HOME

★**వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు,** లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990.
NT-326901

PLOT FOR SALE

★**Bhongiri Yellamma Temple** Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146.
NT-326617

★**Farm Plots for Sale: 3000 Per** Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477.
NT-326920

★**RERA/HMDA Approved Plots at** Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345.
NT-326625

LAND FOR SALE

★TCS **ఆదిభట్ల, బొంగుళూరు, కొంగర, తుక్కుగూ